

## మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌కు సన్మానం

కడ్తాల్, అక్టోబర్ 10 : ఇటీవల మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌గుప్తాకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం కడ్తాల్ మండలానికి చెందిన బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, హైదరాబాద్‌లో ఉప్పల వెంకటేశ్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు గంప శ్రీను, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

## యువకులపై దాడి.. 8 మందిపై కేసు

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 10: యువకులపై దాడి చేసిన ఎని మిది మందిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు అబ్దుల్లాపూర్‌మెట్టు సీఐ మన్మో హన్ తెలిపారు. ఇటీవల కవాడిపల్లి గ్రామానికి చెందిన సుర్వి ద్వారకాసాయి మరో ఇద్దరు స్నేహితులు ప్రణీత్, కమల్ బైక్‌పై విజ్ఞాన్ కాలేజీ రోడ్డులో వెళ్తున్నారు. దేశ్ ముఖికి చెందిన జక్కల ముని, శంకర్‌తోపాటు మరో ఆరుగురు కారులో వెళ్తూ.. సాయి బైక్‌కు ఎదురుగా నిలి పారు.. నెమ్మ దిగా వెళ్లాలని సూచించినందుకు గొడవపడ్డా రు. సాయి, అతడి స్నేహి తులను రాళ్లు, కర్రలతో కొట్టారు. వారి ఫిర్యాదు మేరకు ఎనిమిది మందిపై కేసు నమోదుచేసి సత్ప్రవర్తన కోసం మంగళవారం తహసీల్దార్ రవీందర్ ఎదుట బైండోవర్ చేశారు. మరోసారి ఈ తరహా ప్రవర్తిస్తే రూ.లక్ష జరిమా నాతోపాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మర్పల్లి, అక్టోబర్ 10: ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మర్పల్లి పోలీస్‌స్టేషన్ పరిధి లోని పట్లూర్ గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బోయిని అంజయ్య(45)కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. కొన్ని రోజులుగా అతడు తాగుడుకు బానిసై తరచూ భార్యతో గొడవప డేవాడు.. సోమవారం రాత్రి ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహానికి మర్పల్లి ప్రభుత్వ దవాఖానలో మంగళవారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతు డి భార్య ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి హత్య

పరిగిటౌన్, అక్టోబర్ 10: గుర్తు తెలియని వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ ఘటన మంగళవారం పరిగి మండ లంలోని లఖ్నాపూర్ ప్రాజెక్టు సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. సుమారు 48 ఏండ్ల వయసున్న ఓ వ్యక్తి లఖ్నాపూర్ ప్రాజెక్టు సమీపంలో హత్యకు గురైనట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికెళ్లారు. అతడిని తలపై బండరాయితో కొట్టి చంపినట్లు కనిపిస్తున్నది. పోలీసులు మృతుడి ఆచూకీ కోసం ఆనవాలు సేకరించారు. హత్యకు గురైన వ్యక్తి ఒంటిపై నలుపు, ఎరుపు, తెలుపు రంగుతో గల షర్ట్, తెలుపు రంగు ప్యాంటు ఉన్నది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

దోమ, అక్టోబర్ 10: పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. మంగళ వారం మండలంలోని దాదాపూర్ గ్రామ శివారులోని వైకుంఠధామం సమీపంలో దాదాపూర్ గ్రామానికి చెందిన ఆరుగురు పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు అక్కడికెళ్లి పేకాట స్థావరంపై దాడి చేసి రూ.1580 నగదు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఆర్కేపురం/పహాడీషరీఫ్, అక్టోబర్ 10: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ జల్‌పల్లి మున్సిపాలిటీ మైనార్టీ ఉపాధ్యక్షుడు హుస్సేన్ తెలిపారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధి వాది హుదాలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. మతతత్వ పార్టీ బీజేపీతో ముప్పు పొంచి ఉందని.. కాంగ్రెస్ పార్టీ మాటలు చెప్పు డే తప్పా అభివృద్ధి చేయడం శూన్యమన్నారు. వీరు అధి కారంలోకి వస్తే రాష్ట్రం అంధకారంలోకి నెట్టబడుతుంద న్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్‌కు ప్రజల కష్టసుఖాలు తెలుసని.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. జల్‌పల్లి మున్సి పాలిటీ అభివృద్ధిలో వెనుకబడి ఉందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక కృషితో సీఎం కేసీఆ ర్‌తో మాట్లాడి కోట్లాది రూపాయలు నిధులు తీసుకొచ్చి మౌలిక వసతులు సమకూరుస్తున్నారని తెలిపారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో వందల కోట్ల రూపాయల వ్యయంతో డ్రైనేజీ, సీసీ రోడ్లు, బాక్స్‌డ్రైన్ అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నార న్నారు. మిషన్ భగీరథ రిజర్వాయర్లు కట్టించి ప్రతి కాల నీకి, బస్తీకి పైపులైన్ ఏర్పాటు చేయించి ఇంటింటికి శుద్ధి చేసిన నీటిన సరఫరా చేయిస్తున్నారన్నారు. దీర్ఘకాలి కంగా ఉన్న జల్‌పల్లి కమాన్‌రోడ్డుకు ఇటీవలే రూ.2కోట్లు నిధులు కేటాయించి శాశ్వత సమస్యలను పరిష్కరించా రన్నారు. డ్రీమ్‌సిటీ, గ్రీన్‌సిటీ, నబిల్ కాలనీల్లో ఉన్న మురుగు సమస్యకు బాక్స్ డ్రైన్ పనులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపెట్టారన్నారు. మంత్రి సబిత ఇంద్రా రెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ కాలనీలు, బస్తీల్లో తిరిగి సమస్యలను తెలుసుకుని నిధులు కేటాయించి పరి ష్కరిస్తున్నారన్నారు. మంత్రి సబితారెడ్డికి అండగా ఉండి కారు గుర్తుకు ఓటు వేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఖాజాపాషా, సయ్యద్ అల్తాఫ్ పాల్గొన్నారు.


## వాహనాల తనిఖీలు

మహేశ్వరం, అక్టోబర్ 10: తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని కల షెడ్యూల్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో మహే శ్వరం సీఐ మురళి ఆధ్వర్యంలో మహేశ్వరం చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టా రు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఐ మురళి తెలిపారు. ప్రజలు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని అన్నారు. నగదు, బంగారు ఆభరణాలు కలిగి ఉండి ఎటువంటి ఆధారాలు లేకుంటే వాటిని స్వాధీనం చేసు కోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవీందర్, నర్సయ్యయాదవ్, వెంకట్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లరి


ALLARI

### చెప్పుకోండి



1. విఖ్యాత పెయింటింగ్ 'మోనాలిసా' రూపకర్త ఎవరు?
2. నవ బ్రహ్మ దేవాలయాలు ఎక్కడ ఉన్నాయి?
3. ఆఫ్ఘనిస్తాన్ జాతీయ జంతువు ఏది?

### పెద్దల మాట



రేపే చనిపోతున్నట్టు జీవించు! శాశ్వతంగా బతికి ఉంటానని భావించి జ్ఞానాన్ని సంపాదించు.

• మహాత్మా గాంధీ

### కథ

# ఐకమత్యం!



ఒక అడవిలో పలవల దుప్పి (పెద్ద కొమ్ములుండే దుప్పి) తన బుజ్జి కూనతో ఉండేది. కాలక్రమేణా కూనదుప్పి పెరిగి పెద్దదయ్యింది. దానికీ కొమ్ములు వచ్చాయి. 'నాకూ కొమ్ములున్నాయి కదా!' అని గర్వపడేది ఆ పిల్ల దుప్పి. ఒకరోజు తల్లి దుప్పి తన బిడ్డను పిలిచి.. ''ఈ అడవిలోని దుప్పులన్నిటికీ కొమ్ములు ఉన్నాయి. నీకు మాత్రం.. కొమ్ములతోపాటు గర్వం కూడా పెరిగింది. అందుకే, అందరితోనూ పోట్లాటకు దిగుతున్నావు. అలా మనలో మనం పోట్లాడుకుంటే.. వేరే జంతువులు మన బలహీనతను పట్టేసుకుంటాయి. మనకు ఇబ్బంది కలిగిస్తాయి. అదే.. మంచిగా, ఐకమత్యంతో ఉంటే అడవిలోని జంతువులన్నీ నీకు స్నేహితులు అవుతాయి!'' అంటూ మంచితనం, ఐకమత్యం గురించి వివరించింది. అంతా విన్న పిల్ల దుప్పి.. ''సరేనమ్మా! నువ్వు చెప్పిన విషయం అర్థం చేసుకున్నాను'' అని తల్లితో చెప్పింది. ఒక రోజు మేత కోసం బయటికి వెళ్లింది పిల్ల దుప్పి. ఎదురుగా మరో పొగరుబోతు పిల్ల దుప్పి.. గొడవకు దిగింది. పిల్ల దుప్పికి తన తల్లి చెప్పిన మాటలు గుర్తుకు వచ్చి.. ''మిత్రమా! మనలో మనకు పోట్లాట ఎందుకు? హాయిగా ఆకులు తిందాం! చక్కగా ఆడుకుందాం!'' అని చెప్పింది. కానీ, ఆ పొగరుబోతు దుప్పి ఆ మాటలు వినలేదు. వేగంగా వచ్చి.. తన కొమ్ములతో పిల్ల దుప్పిని కుమ్మబోయింది. తనను తాను కాపాడుకునేందుకు పిల్ల దుప్పి కూడా తన కొమ్ములతో అడ్డుకుంది! ఆ పోట్లాటలో ఒకదాని కొమ్ముల్లో మరొకదాని కొమ్ములు ఇరుక్కుపోయాయి! అవి విడిపించుకునేందుకు అనేక విధాల ప్రయత్నించసాగాయి. వాటిని గమనించిన అడవి కుక్కలు.. తమకు ఆహారంగా రెండు దుప్పులు దొరి కాయని సంబురపడ్డాయి. వేగంగా వాటివైపు రాసాగాయి. ఇదంతా చెట్టుమీద ఉన్న చింపాంజీ గమనిస్తూనే ఉంది. పెద్దగా అరుస్తూ వచ్చి.. వేటకుక్కలను తరిమేసింది. దుప్పుల దగ్గరికి వచ్చి.. వాటి కొమ్ములను వేరు చేసింది. ''పిల్ల దుప్పులూ! మీకు కొమ్ములు ఉన్నది.. శత్రువులనుంచి రక్షించు కోవడానికే. మీలో మీరు పోట్లాడుకోవడానికి కాదు. ఐకమత్యంగా ఉండకుండా.. ఇతర జంతువులకు ఆహారంగా మారుతున్నారు. ఇప్పటికైనా.. అందరూ కలిసిమెలిసి ఉండండి!'' అని హితబోధ చేసింది. చింపాంజీ మాటలను అర్థం చేసుకున్న రెండు పిల్ల దుప్పులూ.. కలిసి తమ తల్లుల దగ్గరికి వెళ్లాయి.

• కంచనపల్లి వెంకట కృష్ణారావు

### పదసృష్టి




కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Bread

Ex : Read

### చిట్టి హ్యాండ్స్





ప్రణవ్, రాయపోల్.

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.

మా చిరునామా: zindagi@ntnews.com

**జవాబులు**

చెప్పుకోండి : 1. లియొనార్డో డావిన్సీ, 2. అలంపూర్, 3. మంచు చిరుత

### తేడాలు కనిపెట్టండి





ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 10 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.